
కృష్ణకాలనీ : సమావేశంలో మాట్లాడుతున్న కొత్త హరిబాబు


కృష్ణకాలనీ : లక్ష్మీ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న శ్రేణులు


భూపాలపల్లి రూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


రేగొండ : మాట్లాడుతున్న అభిలాష్‌రెడ్డి

# గండ్ర గెలుపునకు సైనికుల్లా పని చేయాలి

- పేదలకు భరోసా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో
- ప్రచారంలో నాయకులు, ప్రజాప్రతినిధులు

కృష్ణకాలనీ, అక్టోబర్ 28 : రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం 12, 13 వార్డుల్లోని నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ సూచించారు. శనివారం కాశీంపల్లిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక చొరవతో కాశీంపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అనంతరం 13వ వార్డు కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో మ్యానిఫెస్టోతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ 12, 13 వార్డుల అధ్యక్షులు మేనం రాజేందర్, గండి శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ పులి వేణుగోపాల్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోకిడి అశోక్, మాజీ చైర్ పర్సన్ బండారి సంపూర్ణ రవి, తాటి హైమావతీ అశోక్, పోలవేణి అశోక్ యాదవ్, మామిడి కుమార్ యాదవ్, పుట్ట రవీందర్, కోడూరి లింగయ్య, బేతు రమేశ్, మామిడి గట్టయ్య, యుగేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

### పలు వార్డుల్లో ప్రచారం

అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం భూపాలపల్లిలోని పలు వార్డుల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, 2వ వార్డు ఫక్కీర్ గడ్డలో కౌన్సిలర్ ఆదారి మమతా రాయమల్లు, 4వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, 5వ వార్డు యాదవ కాలనీ, కృష్ణకాలనీలో వార్డు ఇన్‌చార్జి సింగనవేణి విజేతా చిరంజీవి, 6వ వార్డు కృష్ణ కాలనీలో కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 11వ వార్డు వేశాలపల్లిలో కౌన్సిలర్ బానోత్ రజితా జుమ్మలాల్, 14వ వార్డు జంగేడులో కౌన్సిలర్ దార పూలమ్మ, 19వ వార్డు ఎల్‌బీ నగర్‌లో ఇన్‌చార్జి గుమ్మడి భాగ్యలక్ష్మి, 20వ వార్డు శాంతినగర్‌లో వార్డు అధ్యక్షుడు రడపాక రమేశ్, 23వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో కౌన్సిలర్ మేకల రజితా మల్లేశ్, 24, 25వ వార్డుల్లోని కారల్ మార్క్స్ కాలనీలో కౌన్సిలర్లు శిరుప అనిల్, సజ్జనపు స్వామీల ఆధ్వర్యంలో ప్రచారం కొసాగింది. ప్రచారంలో దుర్గం అశోక్, రాజ సమ్మయ్య, బుర్ర రాజు, రంజిత్, బుర్ర సదానందం, కటుకోజ్వుల రాజు, శ్రీకాంత్ పటేల్, దొంగల ఐలయ్య, కమల, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు కేసీఆర్ భరోసా..

భూపాలపల్లి రూరల్ : పేదలకు భరోసా కల్పించేలా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారని 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17, 22వ వార్డుల్లో ఆయన బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్‌తో కలిసి శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కట్కోజుల రాజు, బుర్ర సదానందం, దాసరి బ్రహ్మరెడ్డి, నరసింహాచారి, భాస్కర్, సుధాకర్, భూమయ్య, లక్ష్మీరాజం, రమేశ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

### రేగొండలో..

రేగొండ : నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే గండ్ర వెంటరమణారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల ఎన్నికల ఇన్‌చార్జి గండ్ర అభిలాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసేలా కార్యకర్తలు పని చేయాలన్నారు.

### పార్టీలోనే కొనసాగుతా : ఎంపీపీ లక్ష్మి

బీఆర్‌ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నామని, తమ ప్రాణం ఉన్నంత వరకు కొనసాగుతామని ఎంపీపీ పున్నం లక్ష్మి, నాయకుడు పున్నం రవి అన్నారు. తాము పార్టీ వీడుతున్నట్లు వచ్చిన వార్తలు అవాస్తవమన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, నాయకులు మోడెం ఉమేష్‌గౌడ్, మండలాధ్యక్షుడు అంకం రాజేందర్, కే విద్యాసాగర్‌రెడ్డి, మహేందర్, మైస భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సామాల పాపిరెడ్డి, గంజి రజినీకాంత్, రాజారాం లింగారెడ్డి, గండి శంకర్ గౌడ్, గోగుల చంద్రారెడ్డి, గూటం బుచ్చిరెడ్డి, జీ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

గణపురం, అక్టోబర్ 28: మండల కేంద్రంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్పీ కిరణ్ ఖరే శనివారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం చెంచు కాలనీని సందర్శించి, ప్రజలతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని, ప్రలోభాలకు గురిచేస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ వెంట చిట్యాల సీఐ వేణుచందర్, ఎస్సై సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మట్టిని అందజేస్తున్న ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు

## మహాముత్తారంలో మేరీ మిట్టి.. మేరా దేశ్

మహాముత్తారం, అక్టోబర్ 28 : మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మేరీ మిట్టి.. మేరా దేశ్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. 24 గ్రామ పంచాయతీల నుంచి కార్యదర్శులు మట్టిని తీసుకువచ్చి కలశంలో వేసి ఎంపీడీవో పెద్ది ఆంజనేయులుకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాసరావు, కార్యదర్శులు వేణుగోపాల్, శ్రీకాంత్, సంపత్, లక్ష్మి, ప్రవీణ్‌రాజ్, గౌసుద్దీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

మహదేవపూర్, అక్టోబర్ 28 : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్‌ను పాటించాలని సూచించారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐ కిరణ్ కుమార్, ఎస్సైలు రాజ్ కుమార్, భవానీ సేన్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

- కలెక్టర్ భవేశ్ మిశ్రా
- జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న భవేశ్ మిశ్రా

కృష్ణకాలనీ, అక్టోబర్ 28: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు అంగన్‌వాడీ టీచర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై వారితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఓటు వేయడాన్ని బాధ్యతగా తీసుకోవాలని, ఎలాంటి ప్రలోబాలకు గురికావద్దన్నారు. గత ఎన్నికల్లో జిల్లాలో 82 శాతం మాత్రమే పోలింగ్ నమోదైందని, ఈ సారి పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్, భూపాలపల్లి సీడీపీవో అవంతి, అంగన్‌వాడీ టీచర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### 31న పోలింగ్ సిబ్బందికి శిక్షణ

భూపాలపల్లి రూరల్ : జిల్లా కేంద్రంలో ఈనెల 31న ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్ఆర్‌డీజీ స్కూల్, బాలాజీ టెక్నో స్కూల్, మాంటిస్సోరీ స్కూల్, భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, పోలింగ్ సిబ్బంది మొత్తం 1,027 మందికి శిక్షణ ఉంటుందని, సకాలంలో హాజరు కావాలన్నారు. హాజరు కాకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం కొత్త ఓటరు కార్డు జిరాక్స్, మూడు ఫొటోలు వెంట తీసుకురావాలని తెలిపారు. అలాగే జిల్లాలో నడవలేని వ్యక్తులు, 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఫామ్–12డీ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. జిల్లాలో పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న వారికి తమ ప్రాంతంలోని బీఎల్‌వోలు ఫామ్–12డీ అందిస్తారని, ఒక వేళ అందకపోతే తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయంలో సంప్రదించి పొందవచ్చన్నారు.

## కాళేశ్వర ఆలయం మూసివేత

కాళేశ్వరం, అక్టోబర్ 28 : శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని చంద్ర గ్రహణం సందర్భంగా అర్చకులు మూసివేశారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఆలయంలో పూజలు చేసిన అనంతరం ద్వార బంధనం చేశారు. ఆదివారం ఉదయం 4.30 గంటలకు తెరిచి సంప్రోక్షణ నిర్వహించి, భక్తులను ఉదయం 7 గంటల నుంచి దర్శనానికి అనుమతి ఇవ్వనున్నారు. ద్వార బంధనంలో అర్చకులు కృష్ణమూర్తి శర్మ, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయాన్ని మూసివేస్తున్న సిబ్బంది

## సత్వర న్యాయం అందేలా చూడాలి



మాట్లాడుతున్న నారాయణ బాబు

కృష్ణకాలనీ, అక్టోబర్ 28 : జిల్లాలో కొత్తగా నియమితులైన పారా లీగల్ వలంటీర్లు బాధ్యతాయుతంగా పనిచేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యపాత్ర పోషించి ప్రతి గడపకూ సత్వర న్యాయం అందేలా చూడాలని జయశంకర్ భూపాలపల్లి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలోని డీఎల్ఎస్ కార్యాలయంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి అధ్యక్షతన పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో పారా లీగల్ వలంటీర్లను నియమించారని, గ్రామాలు, మండలాల్లోని సమస్యల పరిష్కారంలో వారు న్యాయస్థానానికి, ప్రజలకు వారధిగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కే సురేశ్ కుమార్, ప్రవణ్‌రావు, కాళీదాస్, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా రాజేశ్


నియామక పత్రం అందజేస్తున్న పుట్ట మధు, శ్రీహర్షిణి

మహదేవపూర్ (కాటారం), అక్టోబర్ 28 : మంథని నియోజక వర్గ బీఆర్‌ఎస్ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా సెగ్గెం రాజేశ్ నియమితులయ్యారు. మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ శనివారం నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతానని రాజేశ్ తెలిపారు.

## సాంస్కృతిక సారథి కళాకారిణి సస్పెన్షన్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 28 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారిణి బండారి అనితను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి కోడ్ అమలులోకి వస్తుందని, సాంస్కృతిక సారథి కళాకారులు ఏ పార్టీకి పక్షపాతంగా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనవద్దని కలెక్టర్ సూచించారు.